బాధ్యతలు స్వీకరించిన అధికారులు

బాధ్యతలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీవో సాయాగౌడ్

కంఠేశ్వర్/ ధర్పల్లి/ జక్రాన్‌పల్లి/ డిచ్‌పల్లి/ కోటగిరి / రుద్రూర్, ఫిబ్రవరి 14 : బదిలీల్లో భాగంగా జిల్లాకు వచ్చిన అధికారులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వారిని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా (స్థానిక సంస్థలు) అంకిత్ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును మర్యాదపూర్వకంగా కలిశారు. డీఆర్డీవోగా డి.సాయాగౌడ్ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ధర్పల్లి ఎంపీడీవోగా బాలకృష్ణ, జక్రాన్‌పల్లి తహసీల్దార్‌గా కిరణ్మయి, ఎంపీడీవోగా సతీశ్‌కుమార్, డిచ్‌పల్లి తహసీల్దార్‌గా బి.ప్రభాకర్, ఇందల్వాయి ఎంపీడీవోగా అనంతరావు, కోటగిరి తహసీల్దార్‌గా సునీత, రుద్రూర్ ఎంపీడీవోగా సురేశ్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. మోస్రా తహసీల్దార్‌గా మారుతి, ఎంపీడీవోగా ప్రవీణ్‌కుమార్, వర్ని ఎంపీడీవోగా వెంకటేశ్వర్ బాధ్యతలు చేపట్టారు.

కమ్మర్‌పల్లి ఎంపీడీవోగా రాజశ్రీనివాస్

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 14 : స్థానిక ఎంపీడీవోగా రాజశ్రీనివాస్ బదిలీపై వచ్చారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన ఎంపీడీవో సంతోష్ రెడ్డి భిక్కనూర్‌కు బదిలీపై వెళ్లారు.

మోర్తాడ్ ఎంపీడీవోగా తిరుమల

మోర్తాడ్, ఫిబ్రవరి14: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తిరుమల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

భీమ్‌గల్ తహసీల్దార్‌గా శ్రీలత, ఎంపీడీవోగా సంతోష్‌కుమార్

భీమ్‌గల్, ఫిబ్రవరి 14: తహసీల్దార్‌గా శ్రీలత, ఎంపీడీవోగా గంగుల సంతోష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీవోను ఎంపీపీ ఆర్మూర్ మహేశ్ సన్మానించారు.

ఇన్‌చార్జి కమిషనర్‌గా శివానందం

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 14: డిప్యూటీ ఈఈ లింగంపల్లి శివానందం బోధన్ మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ ఆదిలాబాద్‌కుబదిలీ అయ్యారు. మంచిర్యాల జిల్లా నుంచి వెంకటనారాయణ బోధన్ కమిషనర్‌గా రానున్నారు. అప్పటి వరకు శివానందం బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

బోధన్ ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి విఠల్ నిర్మల్‌కు బదిలీ అయ్యారు. బోధన్ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన డీటీ రాజశేఖర్ ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు.

బోధన్ ఎంపీడీవోగా వెంకటేశ్ జాదవ్

బోధన్ రూరల్, పిబ్రవరి 14: బోధన్ మండల ఎంపీడీవోగా వెంకటేశ్ జాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన పర్బన్న బిచ్కుందకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆదిలాబాద్ నుంచి వెంకటేశ్ జాదవ్ వచ్చారు.

మండల అభివృద్ధికి కృషి చేస్తా

నవీపేట, ఫిబ్రవరి 14: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీడీవో నాగనాథ్ పేర్కొన్నారు. మండల రిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీవోను సిబ్బంది సన్మానించారు.

ముప్కాల్ ఎంపీడీవోగా ముజాఫర్

ముప్కాల్, ఫిబ్రవరి 14: ముప్కాల్ ఎంపీడీవోగా ముజాఫర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన సంగారెడ్డి జిల్లా కంకిడి మండలంల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

నందిపేట్ ఎంపీడీవోగా శ్రీనివాస్‌రావు

నందిపేట్, ఫిబ్రవరి 14: స్థానిక ఎంపీడీవోగా శ్రీనివాస్‌రావు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపీపీ సంతోష్ రెడ్డి, ఎంపీటీసీలు, సిబ్బంది సన్మానించారు.

ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌గా రాజు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి14: మున్సిపల్ కమిషనర్‌గా రాజు బాధ్యతలు స్వీకరించారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ఆర్మూర్ తహసీల్దార్‌గా గజానన్

ఆర్మూర్ తహసీల్ తహసీల్దార్‌గా గజానన్ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ఈవీఎం గోడౌన్ పరిశీలన

కంఠేశ్వర్, ఫిబ్రవరి 14 : జిల్లాకేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు బుధవారం సైతం పరిశీలించారు. త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ) తెలిసిందే. ఈ మేరకు కలెక్టర్ ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ల పనితీరు, ఈసీఐఎల్ ఇంజినీర్లు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

చౌడమ్మ కొండూర్‌లో చెత్తను తొలగిస్తున్న జడ్పీ చైర్మన్ విఠల్‌రావు

జడ్పీ చైర్మన్ విఠల్‌రావు

నందిపేట్/రెంజల్/ఏర్గట్ల, ఫిబ్రవరి 14 : గ్రామాల్లో ప్రజలు ఇండ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు సూచించారు. నందిపేట్ మండలం చౌడమ్మ కొండూర్ గ్రామంలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, గ్రామ పంచాయతీ ఆవరణలో సిబ్బందితో కలిసి చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, ఎంపీవో కిరణ్ కుమార్, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని 17 జీపీల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయని ఎంపీవో గౌసొద్దీన్ తెలిపారు. ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి. ఎంపీవో శివచరణ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య వారోత్సవాలు గురువారం ముగియనున్నాయని తెలిపారు.

హనుమాన్ మందిర నిర్మాణానికి విరాళం

విరాళాన్ని అందజేస్తున్న ఎంపీపీ

నందిపేట్, ఫిబ్రవరి 14 : మండలంలోని వన్నెల్ (కే) గ్రామంలో హనుమాన్ మందిర నిర్మాణానికి ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి రూ. లక్షా 11 వేల విరాళాన్ని అందజేశారు. విరాళం చెక్కును బుధవారం తన కుటుంబీకులతో కలిసి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఎంపీపీ అందజేశారు. ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం ఉండాలని విరాళం అందిస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్‌ను బీఆర్ఎస్ కౌన్సిలర్లు బుధవారం సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.
– ఆర్మూర్‌టౌన్,పిబ్రవరి14

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

సిరికొండ, ఫిబ్రవరి 14 : మండలంలోని హుస్సేన్‌నగర్‌కు చెందిన గుండెల మేఘన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు మద్నూర్ మండలంలోని ఎక్లారా సోషల్ వెల్ఫేర్ బాలికల పీఈటీ మౌనిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముప్కాల్‌లో ఇటీవల నిర్వహించిన అండర్-16 జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చి, రాష్ట్రజట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు సూర్యాపేట జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. మేఘనను గ్రామస్తులు బుధవారం సన్మానించారు.

వీరజవాన్లకు ఘన నివాళి

మోపాల్ (ఖిలీల్‌వాడి), ఫిబ్రవరి 14 : మంచిప్పలో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో వీర జవాన్ల చిత్రపటాలకు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2019లో ఫిబ్రవరి 14న పుల్వామా దాడిలో మరణించిన వీరజవాన్లకు నివాళులర్పించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జై భారత్ యూత్ అధ్యక్షుడు సాయిరాం, వీడీసీ అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, వీడీసీ సభ్యులు శ్రీకాంత్, సత్యనారాయణ, బజరంగ్‌దళ్ అధ్యక్షుడు వేణుచారి, సభ్యులు సాగర్, వికాస్, సుమన్, సాయికుమార్, ప్రకాశ్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

ఖిలీల్‌వాడి, ఫిబ్రవరి 14 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు అడ్మిషన్ల కోసం ఈనెల 29 వరకు గడువు పొడిగించామని ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, కో-అర్డినేటర్ కె.రంజిత బుధవారం ప్రకటనలో తెలిపారు. రూ.200 అపరాధ రుసుముతో మార్చి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7382929612 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ మడిగెకు వేలం

బోధన్, ఫిబ్రవరి 14: బోధన్ పట్టణంలోని మారుతీ మందిర షాపింగ్ కాంప్లెక్స్‌లోని 1వ నంబర్ మడిగెకు దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఆలయ ఈవో శ్రీరాం రవీందర్‌గుప్తా పర్యవేక్షణలో మందిరంలో బహిరంగ వేలం నిర్వహించారు. పి.రాజు అనే వ్యక్తి నెలకు రూ.27,500 ధరకు దక్కించుకున్నాడు. మందిరం వెనుక ఖాళీ స్థలంలో అన్నసత్రం నిర్మాణానికి సంబంధిత అధికారులకు నివేదిక పంపామని ఈవో తెలిపారు. కార్యక్రమంలో అర్చకుడు ప్రవీణ్‌మహరాజ్, జూనియర్ అసిస్టెంట్, ఉమ్మడి జిల్లా దేవాదాయ అర్చక సంఘం అధ్యక్షుడు రాములు పాల్గొన్నారు.

సొసైటీకి జనరేటర్, ఆటో, డ్రోన్ అందజేత

నందిపేట్, ఫిబ్రవరి 14: కుద్వాన్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)కి ఇఫ్ కో ఎరువుల కంపెనీ జనరేటర్, గూడ్స్ ఆటో, డ్రోన్‌ను విరాళంగా అందజేసింది. ఈ మేరకు కంపెనీ ప్రతినిధులు సొసైటీ పాలకవరానికి బుధవారం వాటిని అందజేశారు. సుమారు రూ. 20 లక్షల వ్యయంతో జనరేటర్, ఆటో, డ్రోన్‌ను కొనుగోలు చేసి సొసైటీకి ఉచితంగా అందించినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కార్తీక్‌రెడ్డి, పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం

బాల్కొండ, ఫిబ్రవరి 14: బదిలీపై వెళ్తున్న బాల్కొండ ఎంపీడీవో సంతోష్‌కుమార్‌ను మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

ధర్పల్లి, ఫిబ్రవరి 14 : ధర్పల్లి తాజా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్మూర్ పెద్దబాల్‌రాజ్ బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం రాత్రి ఛాతిలో నొప్పితో అస్వస్థతకు గురికాగా.. కుటుంబీకులు మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స అందేలోపే మృతిచెందాడు. మృతుడి కుమారుడు అమెరికా నుంచి రావాల్సి ఉండగా.. అంత్యక్రియలు గురువారం ఉదయం నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు. ఆయన మృతికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

26 నుంచి ఎంఈడీ సెమిస్టర్ పరీక్షలు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 14 : టీయూ పరిధిలో ఎంఈడీ 3వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఈనెల 26 నుంచి ప్రారంభమవుతాయని కంట్రోలర్ ప్రొఫెసర్ అరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 4వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు.

యశోద దవాఖానలో ఆపరేషన్ విజయవంతం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

ఖిలీల్‌వాడి, ఫిబ్రవరి 14 : నిజామాబాద్ జిల్లాకేంద్రానికి చెందిన గంగారాం అనే వ్యక్తికి రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టి, తీవ్రనొప్పితో నగరంలోని టైడ్ డయాగ్నోస్టిక్ దవాఖానకు వెళ్లాడు. వైద్యులు ఆలస్యం చేయకుండా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు. కాలికి ఆపరేషన్ విజయవంతం కావడంతో టైడ్ దవాఖాన వైద్యులు జిల్లాకేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. గంగారానికి సకాలంలో ఆపరేషన్ చేయకపోతే కాలుని తీసేయాల్సి వచ్చేదని తెలిపారు. వెంటనే యశోద దవాఖానకు పంపగా.. మూడు మేజర్ ఆపరేషన్లు విజయవంతంగా చేసినట్లు తెలిపారు.

సంక్షిప్తంగా..

- మోస్రా (చందూర్)/ రుద్రూర్, ఫిబ్రవరి 14 : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని మోస్రాలోని బీడీ టేకేదార్లు సీఐటీయూ ఆధ్వర్యంలో దేశాయి బీడీ సెంటర్ మేనేజర్ భార్గవ్‌కు బుధవారం నోటీసును అందజేశారు. రుద్రూర్‌లోని ఫుడ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకట్‌రెడ్డికి సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె నోటీసును అందజేశారు.
- డిచ్‌పల్లి, ఫిబ్రవరి 14 : టీయూలోని బాలికల హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హాస్టల్ ఎదుట విద్యార్థినులు బుధవారం బైఠాయించి నిరసన చేశారు. హాస్టల్‌లో సరిగ్గా భోజనం, టిఫిన్ అందజేయడం లేదని ఆరోపించారు. వంట సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని రిజిస్ట్రార్ హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.
- ఇందల్వాయి, ఫిబ్రవరి 14 : విద్యుత్ వినియోగదారులు పాత బకాయిలను చెల్లిస్తేనే గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు అర్హులవుతారని ఎన్పీడీసీఎల్ ఏసీ రవీందర్ అన్నారు. మండలంలోని తిర్మన్‌పల్లిలో ఆన్‌లైన్ వివరాల నమోదును పరిశీలించారు.
- రుద్రూర్, ఫిబ్రవరి 14 : మండలకేంద్రంలోని వీరభద్ర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివస్వాములకు బుధవారం భిక్ష ఏర్పాటు చేశారు. మండలంలోని మాలధారులు అందరూ భిక్షలో పాల్గొన్నారు.
- ఎడపల్లి, ఫిబ్రవరి14: మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామంలో బుధవారం రామాలయ 12వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది ప్రత్యేక పుజలు నిర్వహించారు. కుంకుమార్చన, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి13: పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ప్రారంభించారు. ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- ఆర్మూర్‌టౌన్,ఫిబ్రవరి14: గోవింద్‌పేట్ జీపీ కార్యాలయం ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు విటమిన్ 'ఎ' ద్రావణాన్ని బుధవారం పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్య రక్షణ కోసం దీనిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి14: ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బుధవారం సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు.
- మాక్లూర్, ఫిబ్రవరి 14: చిక్లీ గ్రామంలోని చెరువుల శిఖం భూములు అక్రమానికి గురవుతుతున్నాయని, వాటిని కాపాడాలని కోరుతూ వీడీసీ సభ్యులు బుధవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.
- కమ్మర్‌పల్లి, పిబ్రవరి 14: బషీరాబాద్‌లో బుదవారం నిర్వహించిన జగదాంబ దేవి జాతరలో కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ తన కటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.
- రెంజల్, ఫిబ్రవరి14: కందకుర్తి బైపాస్ రోడ్డు గుండా రాత్రి సమయంలో కొనసాగుతున్న ఇసుక రవాణాతో వ్యవసాయ పొలాల రోడ్లు దెబ్బతింటున్నాయని రైతులు పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ రాంచందర్‌కు, పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి వేర్వేరుగా వినతి పత్రం అందించారు.
- ముప్కాల్, పిబ్రవరి 14: వేంపల్లి శివారులో జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డుప్రమదంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా దర్శి మండల కేందానికి చెందిన బండారి శ్రీను (52) మృతి చెందాడని పోలీసులు తెలిపారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో నివాసముండే ఆయన బైక్‌పై వేగంగా వెళ్తూ అదుపు తప్పి మెటల్ బీమ్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.

ఇద్దరు ట్రాన్స్‌కో లైన్‌మెన్ల సస్పెండ్

నందిపేట్, ఫిబ్రవరి 14: కుద్వాన్‌పూర్ లైన్‌మెన్ వేణుగోపాల్, చౌడమ్మ కొండూర్ లైన్‌మెన్ నవీన్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ట్రాన్స్‌కో ఏడీ అశోక్ బుధవారం తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం చేయడంతో విచారణ అధికారులు విచారణ చేపట్టారని, నివేదికను పరిశీలించిన ఉన్నతాధికారులు ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెల్లడించారని ఏడీ వివరించారు.

శ్రీహరిహర ఆలయ బ్రహ్మోత్సవాలు సంపూర్ణం

శ్రీహరిహర ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

డిచ్‌పల్లి/ జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 14 : డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్‌లో ఉన్న శ్రీహరిహర ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం సంపూర్ణమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి, పార్వతీ పరమేశ్వర కల్యాణాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, స్వామి వార్లకు కానుకలు సమర్పించారు. అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదానం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండలంలోని నారాయణపేట్- పడకల్ గ్రామాల్లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఉత్సవాల్లో ఎంపీ అర్వింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి పాల్గొని పూజలు చేశారు.

ఇందల్వాయి మండలకేంద్రంలోని కనకదుర్గ పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. డప్పువాయిద్యాల మధ్య బోనాలను ఆలయం వరకు ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.
–ఇందల్వాయి, ఫిబ్రవరి 14

సాంస్కృతిక ప్రదర్శనల వేదికను ప్రారంభిస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే

పాఠశాలలో వేదిక, భోజనశాల ప్రారంభం

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి14: పట్టణంలోని జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో బుధవారం సాంస్కృతిక ప్రదర్శనల వేదిక, భోజనశాలను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ప్రారంభించారు. తన సొంత ఖర్చులతో వేదిక, భోజనశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, నాయకులు పాల్గొన్నారు.

గురుకుల పీజీటీలో గోవూర్ వాసి ప్రతిభ

మోస్రా (చందూర్), ఫిబ్రవరి 14 : మోస్రా మండలంలోని గోవూర్ గ్రామానికి చెందిన సుంకె అరవింద్ గురుకుల పీజీటీలో ప్రతిభ చూపారు. ఇటీవల వెల్లడించిన ఫలితాల్లో రాష్ట్రస్థాయి 7వ ర్యాంకు సాధించాడు. అతడిని గ్రామస్తులు బుధవారం అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

- అక్షరాభ్యాసాలు
- సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 14 : పవిత్రమైన మాఘ శుద్ధ పంచమి వసంతపంచమిని పురస్కరించుకొని జిల్లాలోని దేవీమాత ఆలయాలు, సరస్వతి శిశు మందిరాలు, విద్యాసంస్థల్లో చదువులతల్లిని బుధవారం ప్రత్యేక అలంకరణతో పూజించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. పలు విద్యాసంస్థల్లో లక్ష్మీ గణపతి పూజలు చేసి రాబోయే విద్యాసంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించారు. విద్యార్థులు చదువులో ఉత్తమ ఫలితాలు రావాలని కోరుతూ పుస్తకాలకు, పెన్నులకు పూజలు చేశారు. దీంతో పలు ఆలయాల్లో విద్యాసంస్థలు సందడిగా మారాయి. పూలు, పండ్ల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. బుధవారం ఒక్కరోజే వందలాది పెళ్లిళ్లు జరిగాయని సమాచారం.

రుద్రూర్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నోట్‌బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. పొతంగల్‌లో సాయిబాబా ఆలయ 21వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీమాతకు పూజలు చేశారు. దుబ్బాక గ్రామంలోని ఉన్న శ్రీవిద్య పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసంతోపాటు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఇందల్వాయిలోని ప్రైమరీ పాఠశాలలో ముదిరాజ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. సిరికొండ మండలంలోని కిడ్స్ పార్క్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో విద్యాసాయి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేల్పూర్ మండల కేంద్రంలో సరస్వతీ అమ్మవారి ఆలయం వద్ద పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా బోధన్ మండలంలోని పెంటాకుర్దు గ్రామంలో మేద సరస్వతి ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. మాజీ సర్పంచ్ డి.నాగేశ్వర్ రావు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్మూర్ పట్టణంలోని శాస్త్రి నగర్‌లో సరస్వతీ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాగణంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, యజ్ఞహోమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నటరాజ నృత్యానికేతన్ బాశెట్టి మృణాళిని ఆధ్వర్యంలో 9మంది చిన్నారులకు గజ్జెపూజ నిర్వహించారు. మాక్లూర్ మండలంలోని వల్లభాపూర్ ప్రభుత్వ పాఠశాలలో గ్రామానికి చెందిన న్యాలకంటి రాజేశ్వర్‌రావు-లత దంపతులు ఏర్పాటు చేసిన సరస్వతీ విగ్రహాన్ని బుధవారం ఆవ